# గర్ల్ గేప్

A

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

ఉదయం పది గంటలైంది.

పరుగుపరుగున బస్టాప్‌కి చేరుకున్నాను.

కాలేజీ అవర్స్ ప్రారంభమయ్యే టైమైంది.

అయినా ఇంకా మా స్టాప్‌లోనే ఉన్నాను నేను.

చుట్టూ చూశాను, నా క్లాస్‌మేట్స్ ఎవరైనా లేటయిన వాళ్ళున్నారా అని. ఎవరూ లేరు.

బస్ కోసం ఎదురుచూస్తున్నానే కానీ నా చూపులు మాత్రం మూలన నించొని ఉన్న అమ్మాయి వైపే అనుకోకుండానే మరలిపోతున్నాయి.

మరీ ఎక్కువ వయసేం కాదు. ఇరవైయేళ్ళ లోపే ఉండి ఉంటుంది. లంగా, వోణీలో ఒద్దికగా ఉంది. పెదాలపై ఉందా లేదా అనే విధమైన సన్నని నవ్వు చెరగకుండా ప్రత్యక్షమవుతోంది.

కాలేజీ గురించి టెన్షన్ పడే సమయమది.

అయినా నా మనసు ఆ అమ్మాయి చుట్టూనే తిరుగుతోంది.


ఆల్చిప్పలు లాంటి కళ్ళు.. .మిలమిల మెరుస్తున్నాయ్ ఆమె చూస్తూంటే... చక్రాల్లా తన కళ్ళను త్రిప్పుతున్నట్లుగా అన్పిస్తోంది.

ఏ బస్ వచ్చి వెళుతుందో కూడా చూడాలన్పించడం లేదు. కాలేజీకి లేటుగా వెళ్తే ప్రిన్సిపాల్ చేత చీవాట్లు తినాల్సి ఉంటుంది. లెక్చరర్స్‌నందర్నీ ఎక్స్‌క్యూజ్ చెయ్యమని రిక్వెస్ట్ చేసుకోవాలి.

ఒకవైపు కాలేజీ ఎగ్గొట్టాలనే ఆలోచనలు, మరోవైపు అమ్మాయిని వదలకూడదనే కోరిక మనసును కట్టిపడేస్తుంటే బస్టాప్‌లోనే సెటిల్ అయిపోయాను.

ఆ అమ్మాయి అలానే నిలబడి ఉంది. గాలికి వోణీ స్థానభ్రంశం చెంది ఆమె 'నాభి'లోతుగా, స్పష్టంగా, సౌందర్యకూపంలా ఆకర్షిస్తోంది.

బంగారుఛాయతో మెరుస్తున్న ఆమె నడుము మడతను చూస్తూంటే ఆ ప్రాంతంలో గట్టిగా కొరకాలన్పిస్తోంది. అయినా తమాయించుకున్నాను.



చూసిన ప్రతీది కావాలనుకోవడం, కావాలనుకున్న ప్రతిదాన్ని సొంతం చేసుకోవాలనుకోవడం... అది తప్పో ఒప్పో తెలీదుగాని ఆ కోరిక మాత్రం మనసులో జనించి కొంతకాలంపాటు మారాం చేస్తోంది. ఆ అమ్మాయి... అదే నా ప్రియసఖి... నా అభిమాన సౌందర్యరాశి... క్రీంకలర్ జాకెట్... అదే కలర్‌లో సెల్ఫ్ డిజైన్‌లో ఉన్న లంగాపై చింత పిక్కరంగులో ఉన్న మూడు మీటర్ల వోణీ, ఆమె బంగారు ఛాయను మరింతగా ఇనుమడింపచేస్తూంటే... ఎత్తుగా ఉన్న ఆమె స్తనద్వయంపై బుద్ధిగా వ్రేలాడుతోంది. బంగారు చెయిన్... మిలమిల మెరుస్తూ.



ఆ రూపం కలలో కనిపిస్తేనే హృదయం రంజకంగా, మనసును ఊయలలో ఊరేగించినట్టుగా ఉంటుంది.

అంతటి అందాల రాశి... ప్రత్యక్షంగా ఎదురుగానే కనిపిస్తూంటే ఆ థ్రిల్‌ను ఏమని వర్ణించాలి? ఆమె నుదుటిపైనున్న నల్లని చుక్కలాంటి బొట్టును చూస్తూంటే సహజంగానే ఏర్పడిన పుట్టుమచ్చలా గోచరిస్తూ ఆమె ముఖవర్చ

ఎం.వి.జె. భువనేశ్వరరావు

స్సును 'శోభా'యమానం చేసినట్లుగా ఉంది.

నడుస్తూ...నడుస్తూ...ఆగి దర్శనమిచ్చే అజంతాశిల్పంలా గోచరిస్తోందామె. ఇక లాభంలేదు. ఎంత సేపని అలా చూస్తూ ఆనందించడం?

కనీసం ఆమెతో మాట్లాడినా చాలు. కాలేజీ ఎగ్గొట్టినా ఈ థ్రిల్...కలకాలం పదిలంగా ఉంటుంది.

ఆమెకు దగ్గరగా నడిచాను. బస్టాప్‌లో ఎవరూ లేరు. ఉన్నది మేమిద్దరమే...ఆమె ఎప్పుడొచ్చిందో తెలీదు కాని నేనొచ్చిన దగ్గర్నుండీ ఆమె కూడా అక్కడే ఉంది. ఆమె కూడా నన్ను గమనించే ఉంటుంది. ఈ పరిచయం చాలదా...ఆమెతో కేవలం మాట్లాడడానికి

నా అడుగులు తడబడుతూ ఆమెకు దగ్గరగా చేరుతున్నాయి. ఆమె ముఖంలో ఏ భావమూ లేదు.

నేను ఆమెకు రెండడుగులు దూరంకి చేరేక ఆమె పెదాలపై మందహాసం ప్రస్ఫుటమైంది.

నాకు కొండంత ధైర్యం కలిగింది.

''మీతో ఒక విషయం మాట్లాడాలి'' డైరెక్ట్‌గా అడిగేశాను.

ఆమె కళ్లని పెద్దవి చేసుకుని చూసింది.

''ఏమండీ...మిమ్మల్నే...'' పిలిచినట్లుగా అన్నాను.

ప్రతిగా నవ్వింది.

''మీరే బస్ కోసం ఎదురుచూస్తున్నారు?'' అడిగాను. మరలా నవ్వింది.

''చాలా సేపట్నుంచి ఉన్నట్లున్నారు. అన్ని నెంబర్ల బస్‌లు వెళ్ళిపోతున్నాయి. కానీ మీరు ఇక్కడే ఉండిపోతున్నారు?'' నవ్వుతూ అడిగాను.

కోపంగా చూసింది. మరలా సర్దుకుని అడిగాను.

''అబ్బే ఏమీలేదు. లంచ్ టైం అవుతోంది కదా ఇప్పుడే బస్‌లు రావు కదా.. ఆటోలో వెళ్ళిపోదామని మీరు నేను వెళ్లేది ఒకే రూటులో అయితే ఖర్చు తగ్గుతుంది కదా అని అడుగుతున్నా'' కాస్త అటు ఇటుగా నసిగాను.

నవ్వింది. కాని ఏ సమాధానమూ చెప్పలేదు. అలా రావడం ఇష్టం లేనట్లుగా ఉందని, నేనే కలుగచేసుకుని..''సరే.. క్యాంటిన్‌కి వెళ్దాం రండి...టీ తాగొద్దు''

ఆఫర్ చేశాను. 'సరే' అన్నట్లుగా తలూపింది. కలిసి నడిచాం. క్యాంటీన్‌లో టీ తాగాక బిల్లు నే చెల్లించాను.

''వాట్...నెక్స్ట్'' ఒకరివైపు మరొకరం చూసుకున్నాం.

మరలా నేను కలుగజేసుకుని అడిగాను.

''వట్టి టీతో ఏం గడిపేస్తారు. మీకే అభ్యంతరం లేకపోతే...ఈ దగ్గర్లోనే నా రూం ఉంది. వెళ్ళి భోంచేసి వద్దాం. రండి..'' అని పిలిచాను.

నా ధైర్యానికి నేనే లోలోపల సంబరపడిపోతూ..

ఆ అమ్మాయి అంత సులువుగా పడిపోతుందని కలలో కూడా ఊహించలేదు.

''రూంకి రావడానికి కూడా సిద్ధపడేటట్లుగానే ఉంది. నాలో ఉత్సాహం రెట్టింపవుతోంది. ఆశగా చూశానామెవైపు. నవ్వులు చిందిస్తూ తలాడించింది.

నా ఆనందానికి అవధులే లేవు. సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బవుతున్నాను. కలా నిజమా నమ్మలేని నిజంలా ఉంది. ఇదంతా...ఎన్నో సంవత్సరాల నుండి పరిచయమున్న గీతతో కూడా ఎప్పుడూ ఇంతగా మాట్లాడలేదు. నా క్లాస్‌మేట్ సంధ్యనైతే కన్నెత్తి చూడాలన్నా భయమే. శారద గురించైతే చెప్పనక్కర్లేదు. ఎప్పుడూ మంచినీళ్ళు కూడా కలిసి తాగిన పాపానపోలేదు.

రెట్టించిన సంతోషంతో ఆమె నడుముపై చేయివేశాను. ఆమె నుండి ఎటువంటి అభ్యంతరమూ రాలేదు. నడుముపై ఉన్న సన్నని మడతను మెల్లగా వేళ్లతో పట్టుకున్నాను. అయినా ఏ ఈసడింపూ ఎదురుకాలేదు. గుండెలపై ఉన్న 'షైనీ స్పాట్'ని కూడా తాకాలని మనస్సు ఉవ్విళ్లూరుతోంది.

మెల్లగా నా రూం వైపు నడుస్తున్నాం. అదృష్టం కొద్దీ నా రూం ప్రైవేటుగా ఉంటుంది. ఆ స్ట్రీట్‌లోని హౌస్‌లతో పాటుగా కాకుండా దూరంగా విసిరేసినట్లుగా ఉంటుంది. ఆ రోడ్డు లో ముందు నేనుంటున్న ఇల్లే! ఎవరైనా ఈ ఇంటిని దాటుకునే లోపలకి వెళ్ళాల్సి ఉంటుంది.

మధ్యాహ్న సమయం...వేసవికాలం కావడం వలన పెద్దగా జన సంచారం లేదు. ఎవరైనా చూస్తారేమోననే భయం అంతగా లేకపోయినా కేవలం ఒక వ్యక్తి కోసమే నేను భయపడాల్సి వస్తోంది. నేనుంటున్న ఇంటి క్రింది పోర్షన్‌లో ఉంటున్న సుబ్బారావు తాతయ్య. చూశాడంటే ఊరుకోడు. ఇల్లు ఖాళీ చేసేయాలంటాడు. అందుకనే ఆ అమ్మాయితో విషయమంతా చెప్పాను. నేను వివరించిన ప్రకారం కొంతదూరంలో ఆగమని...నేను ముందుగా అక్కడికి వెళ్ళి తాతయ్య లోపలుంటే సరే. లేకపోతే నేను లోపలికి వెళ్ళేక. తర్వాత ఒంటరిగా పైకి రమ్మని చెప్పాను.

మేడపై ఉన్న చిన్నగది. దానిలో ఉండేది నేనూ, నా క్లాస్‌మేట్ రవిచంద్ర. అదృష్టవశాత్తూ వాడు పండగ సెలవులకెళ్ళి ఇంకా తిరిగిరాలేదు.

తాతయ్యకి ఒంట్లో నీరసంగా ఉందట...నిద్రపోతున్నాడు. 'థాంక్ గాడ్' అనుకుని ఒక్క అడుగులోనే మేడపైకి చేరిపోయాను. తలుపులన్నీ తెరచి నా ప్రియసుందరి కోసం ఎదురుచూశాను.

నా రూంలో అందాలగని.

ఒంటరిగా, సరాసరి నా రూంకి వచ్చింది. ఆ రూంలో ఆమె-నేనూ! ఊహాకందనంతటి ఆనందం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

నా గదినిండా క్రొత్త వెలుగులు పరచుకున్నట్లుగా



## గేమ్స్ ఆడను

'సినిమా ఇండస్ట్రీలో అగ్రస్థానానికెళ్లడం కోసం ఎలాంటి ట్రిక్స్ ప్లే చేయను. నాకు గాడ్‌ఫాదర్ అంటూ ఎవరూ లేరు. నేను చాలా సంప్రదాయసిద్ధమైన ఫ్యామిలీ నించి వచ్చాను. ఏ సినిమాల్లో నటించాలి, ఎలాంటి పాత్రలు నాకు సరిపోతాయో నాకు తెలుసు. నా గురించి ఎన్ని రూమర్లు వచ్చినా పట్టించుకోను. ఎందుకంటే నా గురించి నాకు తెలుసు. అందాలపోటీనించి వచ్చినా నాలో టాలెంట్ ఉంది. ఎలాంటి పరిస్థితులకు రాజీపడకుండా క్రమశిక్షణతో నా లైఫ్‌ని ప్లాన్ చేసుకుంటున్నాను' అంటోంది ప్రియాంకా చోప్రా.

ఉంది. వెంటనే తలుపు గడియవేశాను.

అమ్మాయినుండి ఎటువంటి ప్రతిస్పందనా లేదు. ''నా మీద నీకు పూర్తిగా నమ్మకం కలిగేసిందా?'' అడిగాను.

అవునన్నట్లుగా నవ్వింది. ఆ నవ్వుతో ముత్యాల సరవళ్ళు. సినిమాలో సునీల్‌లా సిగ్గుపడిపోయాను.

నమ్మకం కలిగిందన్నట్లుగా ఆమె చెప్పగానే నాకు నయాగరా జలపాతాన్ని కేవలం పదిమీటర్ల ఎత్తులో, ఆకాశంలో వేలాడుతూ తేలియాడుతూ చూసినంత థ్రిల్లింగ్‌గా ఉంది.

మూడుగంటల క్రితం ఆమె ఓ అపరిచితురాలు. ఇప్పుడు అతిథిగా అడుగుపెట్టి ఆనంద పారవశ్యంతో అబ్బురపరుస్తున్న ప్రియురాలు.

వింత ప్రపంచంలా మారిపోయింది అంతా నాకు!

ఆనందంతో పాటు ధైర్యం కూడా పెరిగింది. నా చేతుల్ని ఆమె పిరుదుల క్రిందగా ఉంచి ఒక్కపెట్టున మీదకి లేపి... గిరగిరా త్రిప్పాను. పలువరుస తళతళలాడేలా... అందంగా నవ్విందామె.

ఆ నవ్వులో ఎన్నెన్నో మెరుపులు. జలజలరాలేటి ముత్యాలరాశుల్లా ఆ పెదాల విరుపులు.

మనసంతా హాయిగా థ్రిల్లింతగా ఉంది.

ఈరోజు 'అద్భుతం' జరుగుతున్న 'పండగ'లా ఉంది. ఇక వెనకడుగు వేయలేదు. నేనేం చేసినా... ఆమె నాకు ఏ అడ్డంకీ కలిగించేలా లేదు. ఏం అడిగినా, ఏం చేసినా, ఎలా ప్రవర్తిస్తున్నా అన్నింటికీ సరే అనడమే కాని నో అని ఒక్కసారి కూడా చెప్పడం లేదు. నో అనే పదాన్ని ఆమె డిక్షనరీలో నుండి తీసేసిందేమో!

నా రూంలో ఉన్న తినుబండారం ప్రతీది ఆమె ముందుంచాను. మొహమాటం పడకుండా, ఏ సంకోచం లేకుండా భోంచేసింది. నేను చేసిన కూరలు ఆమెకి బాగా నచ్చినట్లున్నాయి. వడ్డించుకుని మరీ తింది. ఆమె తింటూంటే నాకు చాలా ముచ్చటేసింది. నేనే కాకుండా నా వంటకూడా ఆమెకు బాగా నచ్చినందుకు మరింత ఆనందపడిపోయాను.

ఇంతలో నాకు ఓ సందేహం కలిగింది. ఈమె ఎందుకు మాట్లాడడంలేదు. మూగదానిలా కూడా కన్పించడంలేదు. అలా అయితే నేను చెప్పిన విషయాలన్నీ చక్కగా అర్థం చేసుకుంటోంది.

ఆమె మాట్లాడితే వినాలన్పించి అడగబోయాను. మరలా నాలో నాకే ఎందుకులే అన్పించి ఆగిపోయాను. ఆమె నిజంగా మూగదైతే మనసులో బాధపడొచ్చు. ఒక వేళ కాకపోతే ఆమె మాట్లాడకుండా ఎంతసేపలా ఉంటుంది. ఆ విషయం గురించి అట్టే ఆలోచించి టైం వేస్ట్ చేసుకోవడం ఎందుకులే అని ఊరుకున్నాను.

తదుపరి కార్యక్రమం... ఆమె నెల్లాగైనా అందుకు ఒప్పించడం. ఒక్కసారిగా గుండె బరువెక్కిపోయింది. నాకు ఆ విషయం గుర్తుకురాగానే ఆకలి కూడా పోయింది. ఆమెతోపాటే నేను కూడా భోజనం దగ్గర్నుండి లేచిపోయాను.

ఇద్దరం నా రూంలో ఉన్న సింగిల్‌కాట్‌పై కూర్చున్నాం. ఇంతకుముందు నేను చూసిన 'షైనీ స్పాట్' మీదికి నెమ్మదిగా నా కుడిచేయిని పోనిచ్చాను. ప్రతిఘటించలేదు కాని నెమ్మదిగా కళ్ళు మూసుకుంది. నాలో కోరిక బుసలు కొట్టనారంభించింది.

ఆమె ఆవేశంగా రొప్పుతోంది.

ఊపిరి బిగపట్టి వదులుతూ ఉంటుంటే ఆమె ఎద ఎగిరెగిరి పడుతున్నట్లుగా ఉంది. నాకు గమ్మత్తుగా, మత్తుగా అన్పిస్తోంది. ఆమె కూడా తమకంగా, ఆర్తిగా చూస్తోంది. జాకెట్‌కి, లంగాకి మధ్యన లోతైన నాభి మరింతగా రెచ్చగొడుతూ..నాభికి కుడివైపున, ఎడమ వైపున, సన్నని పొట్ట సమాంతరంగా రెండువైపులా క్రిందినుండి పైకి క్రమేణా తగ్గుతూ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. పలుచని లంగా వెనక ఉబ్బెత్తుగా ఉన్న ఆమె ఊరువులు. బలిష్టంగా తొంగిచూస్తున్నట్లుగా ఉంది. స్పృహ తప్పుతున్నంత పనయింది. ఇంక ఆగలేకపోయాను. లంగా బొందు లాగాను.. జాకెట్ హుక్స్ తప్పించాను. ఆనందపటంచున చేరిపోతున్నాను.

ఆ నిశ్శబ్దయుద్ధంలో ఏకాంతంగా సంయుక్త.. సమిష్టి గెలుపు సాధించిన ఇద్దరం ఆరోజే పరిచయమైనవాళ్ళం. పెళ్ళి బంధం లేదు. మరే సంబంధమూ లేదు. ఇందులో ఎవరిది తప్పు?

నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. సమాధానం ఒకటే. ఆ అమ్మాయిని కోరి రమ్మన్నది నేనే... దేనికి అపోజ్ చెయ్యడం లేదు కదాని నేనే ముందు చొరవ తీసుకుని ప్రలోభపరచి ఆకలితో ఉన్న ఆమెకు అన్నం పెట్టి ప్రతిగా 'మానాన్ని' కానుకగా తీసుకున్నాను.

ఆమె శీలానికి 'ఒక పూట భోజనం' ను వెలగా నిర్ణయించిన దుష్ట దుర్యోధనున్ని.. ఆమె అమాయకత్వాన్ని అలుసుగా యస్... అలుసుగానే తీసుకున్నాను.

మనసంతా బాధతో నిండిపోయింది. ఏదైతేనేం జరగకూడనిది జరిగిపోయింది. ఈ తప్పు సరిదిద్దుకోలేనిది. ఆమెను ఏ రకంగానూ ఆదుకోలేని నిస్సహాయస్థితి. కనీసం పెళ్ళాడడం ద్వారా న్యాయం చేద్దామంటే నా శ్రీమతి ఊరుకోదు. పదవతరగతి చదువుతుండగానే మామయ్య కూతురైన సత్యభామతో నా వివాహమై పోయింది. ఇక తరుణోపాయం? గబగబా సూట్‌కేస్ తెరచి నేను దాచుకున్న వెయ్యిరూపాయలు బయటకు తీశాను. ఆమెను బట్టలు వేసుకోమని చెప్పి బాధగా ఆమెను బ్రతిమిలాడసాగాను.

''నువ్వు నన్ను క్షమించాలి. మూగదానివీ, అమాయకురాలివైన నిన్ను మోసం చేశాను. అభం శుభం ఎరుగని నిన్ను నిలువుదోపిడీ చేశాను. ఈ తప్పుతో జీవితాంతం బాధపడతాను. నిన్ను ఆదుకోవడానికి నేను చేయగల్గిన సాయమిదే. ఈ వెయ్యి రూపాయలు నీకు ఇవ్వడం వలన నేను కనీసం పదిహేనురోజులు పస్తులుండవలసి ఉంటుంది. ఆకలితో మాడిపోయినా నా తప్పుకు అది తక్కువ శిక్షే. నీ సాక్షిగా చెబుతున్నాను. నేనిటువంటి తప్పు మరెన్నడూ చేయను. నన్ను క్షమించి వెయ్యి రూపాయలు తీసుకుని కనీసం చిత్రవధ లేకుండా, మనశ్శాంతి తోనైనా బ్రతకనీవు.. ప్లీజ్'' ఆమె చేతులు పట్టుకున్నాను. ఎందుకన్నట్లుగా చూసింది.

''అయ్యో! చెప్పడం మరిచాను. మనం చేసిన ఈ తప్పు వలన నీకు గర్భం రావొచ్చు. అలా జరగడం వలన నీకు సమాజంలో చెడ్డపేరు వస్తుంది. పెళ్ళికాకుండా తల్లివయ్యావనే కారణంతో... నిన్ను ఎవరూ పెళ్ళి చేసుకోరు. అలా జరగకుండా మీ తల్లిదండ్రులు బాధపడకుండా ఉండాలంటే నువ్వు అబార్షన్ చేయించుకోవాలి. నువ్వు మీ ఇంట్లో ఇంత డబ్బు దేనికోసమని చెప్పి అడగగల్గుతావు? అందుకే ఈ డబ్బు జాగ్రత్తగా దాచి... గర్భం వచ్చిందని నిర్ధారణ అయితే తప్పనిసరిగా అబార్షన్ చేయించుకో..''

మౌనంగా డబ్బు అందుకుని వెళ్ళిపోసాగింది. ఆమె మంచితనం. అమాయకత్వమూ చూసి నా మనస్సు మరింత వేదనకు గురైంది. నా వైపు జాలిగా చూస్తూ తల నిమురుతూ ఓదార్చసాగింది.

''నా కోసం మీరు మరీ ఎక్కువగా బాధపడకండి. నేను మూగదాన్నికాదు. మీరనుకుంటున్నట్టు అమాయకురాల్ని అంతకన్నా కాదు. మిమ్మల్ని చూస్తుంటే నాకిప్పుడు జాలి కలుగుతోంది. నాకు అందరూ ఒక్కసారికి ఐదువందల రూపాయలిస్తే... భోజనం పెట్టి కూడా మీరు వెయ్యి రూపాయలిచ్చారు. నాలాంటి కాల్‌గర్ల్‌ను వాడుతున్నప్పుడు కండోమ్ వాడాలనే ఇంగితజ్ఞానం, కనీస పరిజ్ఞానం కూడా మీకు లేదు. ఈ కారణంగా మీకు ఏ సుఖవ్యాధో వస్తే ఫర్వాలేదు. ఏకంగా 'ఎయిడ్స్' వస్తుందేమోనని నాకు బాధగా ఉంది. ఎప్పుడైనా అవసరమొస్తే మళ్ళీ కలవండి. వస్తా...'' గడగడా చెప్పుకుపోయింది. కళ్ళు బైర్లు కమ్మి అక్కడే కుప్పకూలిపోయాను. కనీసం ఏ చికిత్స లేని జబ్బుకు నేను సమిధనైపోతానేమో. పశ్చాత్తాపపడినా లాభంలేదు. నేను చేసిన తప్పు అలాంటిది. సరిదిద్దుకోలేని తప్పు..! ☆

